బడిబాట ముగింపు తర్వాతే

టీచర్ల సర్దుబాటు ప్రారంభించాలి

బొంరాస్‌పేట,జూన్7: బడిబాట కార్యక్రమం ముగింపు తర్వాతే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ప్రారంభించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్ ఆలీముద్దీన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు విద్యార్థుల నమోదు పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని ఈనెల 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేసింది. ఒకవైపు విద్యార్థుల నమోదు పెంచుమంటూనే మరోవైపు ఉపాధ్యాయులు ఎక్కువ మంది ఉన్నారనే కారణంతో ఉపాధ్యాయుల సర్దుబాటు ఈనెల 13వ తేదీ వరకు ముగించాలని ఉత్తర్వులు జారీ చేయడం సరైనది కాదన్నారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. పెరిగిన సంఖ్య కనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తే న్యాయబద్ధంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటును ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

- ఈద్గా, మజీద్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- ముస్లింలకు నేతల శుభాకాంక్షలు
- పాల్గొన్న మతపెద్దలు
- మతసామరస్యాన్ని కాపాడాలని పిలుపు



తాండూరు: వేడుకల్లో రోహిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, శుభప్రద్‌పటేల్

తాండూరు: ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ జూన్ 7: త్యాగానికి ప్రతీకగా సల్లేలాహు ఆలైవలంను స్మరించుకునేందుకు నిర్వహించే బక్రీద్ (ఈద్-ఉల్-జుహా) పండుగను శనివారం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గాల్లోని ఆయా పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా, మజీద్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాండూరు పట్టణ శివారులోని చెన్‌గేష్‌పూరు మార్గంలో ఉన్న ఈద్గా వంద వందల సంఖ్యలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఖురాన్ బోధనలను, బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరు త్యాగ గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

ప్రార్థనల అనంతరం ఒకరికొకరు అలయ్‌బలయ్ చేసుకుంటు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన (ఈద్-ఉల్-జుహా)లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు. నేతలు ముస్లింలను ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తాండూరు ఈద్గా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. హిందూ, ముస్లిములు ఐక్యంగా ఉంటు మత సామరస్యాన్ని చాటాలన్నారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ అందరి దైవం ఒక్కటేనని అందరం కలిసికట్టుగా ఉంటూ వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమసమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. బక్రీద్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పరిగి, దోమ మండల కేంద్రంలో నిర్వహించిన బక్రీద్ వేడుకల్లో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు

ఘనంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

తాండూరు, జూన్ 7: తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం తాండూరులో ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి రోహిత్‌రెడ్డి బర్త్ డే కేక్ కట్ చేశారు. శివాజీ చౌక్‌లో యువకులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నేతలు, కార్యకర్తలు గజమాల, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో నుంచి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. జిల్లా ఆస్పత్రిలో నాయకులు, అభిమానులు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రోహిత్‌రెడ్డి రాజకీయ రంగంలో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా తనకు ఆశీస్సులు తెలిపినవారికి రోహిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా, సేవా భావంతో ప్రజలకు సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పటికి వెనుకబడిన తాండూరు ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తాండూరు ప్రజల ఆశీర్వాదంతో ఘనవిజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

వికారాబాద్: వికారాబాద్ శ్రీ అనంత పద్మనాభ స్వామిని శనివారం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వారి సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

తాండూరు:ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో అభిమానుల ఉత్సాహం

వైభవంగా బొడ్రాయి పండుగ

కులకచర్ల, జూన్ 7 : మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా బొడ్రాయి వరకు వెళ్లారు. ఊరేగింపులో పోతురాజుల వేషాధారణలో పలువురు ప్రజలను ఆకట్టుకున్నారు. గ్రామంలో సామూహికంగా బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. బొడ్రాయికి జలాభిషేకం, బెల్లం అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కామునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు బాలకిష్టారెడ్డి, మోర వెంకటేశ్, మొగులయ్య, రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అందజేత

ధారూరు, జూన్ 7: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి స్వాధీనం చేసుకున్నట్లు ధారూరు ఎస్ఐ అనిత తెలిపారు. శనివారం బాధితులకు ఎస్ఐ అనిత సిబ్బందితో కలిసి అందజేశారు.

ఆడపిల్ల వివాహానికి సరుకుల సాయం

కులకచర్ల, జూన్ 7: మండల పరిధిలోని పటేల్‌చెరువుతండా గ్రామ పంచాయతీ పోటిగడ్డ తండాలో విస్లావత్ తుల సీబాయి, రాజూనాయక్‌ల దంపతుల కుమార్తె మాధురి వివాహానికి కింటాళ్లు సన్నబియ్యం, 15కిలోల మంచి నూనెను గ్రామ మాజీ సర్పంచ్ శాంతితులసీరామ్ అందజేశారు. కార్యక్రమంలో బంజార సంఘం జిల్లా నాయకులు తుల్సీరామ్,లక్ష్మి, గాంగ్యా నాయక్, శ్రీనునాయక్, మాణిక్‌నాయక్, చందర్, హరిచందర్, రఘు, సంతోశ్ పాల్గొన్నారు.

కులకచర్ల, జూన్ 7 : మండల కేంద్రంలో స్థానికులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులను డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి శనివారం అందజేశారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్ల అసోషియేషన్ జిల్లా నాయకులు శ్రీధర్‌రెడ్డి, నాయకులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనందం, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేశ్, నర్సింహులు, కృష్ణయ్య, వెంకటేశ్, మహిపాల్, మంగమ్మ, లక్ష్మి, రాజు, కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలి

బొంరాస్‌పేట: బడిబాటలో దుద్యాల విద్యాధికారి విజయరామరావు

ధారూరు: గడ్డమీద గంగారంలో..

కులకచర్ల (పరిగి), జూన్ 7: బడీడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పరిగి ఎంఈవో గోపాల్ తెలిపారు. శనివారం పరిగి మండల పరిధిలోని నస్కల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్యతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులను కల్పిస్తున్నదన్నారు. పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటుకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా డోర్‌టూడోర్ క్యాంపేయిన్ చేసి విద్యార్థుల పేర్లు నమోదు చేసుకున్నారు.

కులకచర్ల : మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ తీశారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్‌నాయక్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన బోధన జరుగుతుందని, ఉచితంగా దుస్తులు, పుస్తకాలు, నోటు పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: దుద్యాల, బొంరాస్ పేట మండలాల పరిధిలో రెండవ రోజు బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు నిర్వహించారు. ఆవాస ప్రాంతాల సందర్శన ఎంఈఓ విజయ రామారావు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి వాడ ప్రతి ఇంటిని సందర్శించారు. బడి బయట పిల్లలు బడిలో చేరాల్సిన పిల్లలు,బడి మానేసిన పిల్లలు తదితర అంశాలపై పోషకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందర్ నాయక్, రవీందర్ గౌడ్, మల్లప్ప, విజయ్ కుమార్,శ్రీనివాసులు, రాములు, రవి నాయక్, ముకుందరెడ్డి, రమేశ్ వెంకటయ్య, సంపత్ పాల్గొన్నారు.

దోమ: బడీఈడు పిల్లలను సకల సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు మేగ్యా నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల భరోసా కల్పించే విధంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువజన సంఘాల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ధారూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. శనివారం మండల పరిధిలోని గడ్డమీది గంగారంగ్రామంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు, ఉపాధ్యాయులు ఇందిర, సుధాకర్, వెంకటయ్య, అంజిరెడ్డి, లక్ష్మి, జగదీశ్వరమ్మ, వెంకటయ్య ఉన్నారు.

బంట్వారం: గ్రామంలో ఉన్న ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండాలని ఎంఈవో చంద్రప్ప పేర్కొన్నారు. శనివారం కోటిపల్లి మండల పరిధిలోని నాసన్‌పల్లిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఇస్తున్నారని, విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలో చదివించి వారి భవిష్యత్తును పాడు చేయరాదని చెప్పారు. క్రార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కులకచర్ల మండలం ఘనాపూర్‌లో

యువకుడి ఆత్మహత్య

యాలాల, జూన్ 7: అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ జీవితంపై విరక్తి చెంది యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాండూరు పట్టణంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన సుమన్ (24) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై శనివారం ఉదయం తాండూరు పట్టణ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను పరిశీలించి, మృతిడి వద్ద లభించిన ఆధారాలతో, తెలిసిన వారి ద్వారా మృతుడు సుమన్ గా గుర్తించారు. మృతుడి కుటుంబీకులకు సమాచారం అందించారు. తాండూరు జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అందజేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు.

పత్రికా ప్రకటన

M.రవి నాయక్, S/o. M.నర్సింగ్ నాయక్, R/o. పెద్దెముల్ తాండ (మం), పెద్దెముల్ గారు మా హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ బ్రాంచ్ తాండూర్ నందు క్రింద తెలిపిన వ్యవసాయ భూములు తాకట్టుపై అప్పు కొరకు సంప్రదించినారు. కానీ, ఆ భూములు కొనుగోలు ఒరిజినల్ దస్తావేజులు పోయినవని నోటరీ అఫిడవిట్ సమర్పించారు.

భూమి వివరములు: సర్వే నెంబర్: 134/ఆ1/3, 194/ఆ/1.
డాక్యుమెంట్ నెంబర్: 2205/2014/201/2013.

కావున, పై విషయంపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో, క్రింద తెలిపిన చిరునామాపై సంప్రదించి వ్రాతపూర్వకంగా 10 రోజులలో ఇవ్వగలరు. లేనిచో, ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి అప్పు మంజూరు చేయబడుతుంది.

సం/- మేనేజర్,
హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి॥, బ్రాంచ్: తాండూరు,
మొబైల్ నెం: 9010202716.

ఎస్ఐగా శైలజ బాధ్యతలు

బంట్వారం జూన్ 7: కోట్పల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఏం శైలజ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై గఫర్ వికారాబాద్‌కు బదిలీ కాగా, వికారాబాద్ డీఆర్సీబీ లో పనిచేస్తున్న ఈమె ఇక్కడికి బదిలీపై వచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

CHANGE OF NAME & DOB

★I, EDULA VENKATAIAH, S/o. Edula Balaiah, R/o. H.No. 1-11, Ibrahimpur (V), Parigi (M), Vikarabad, T.G. In My Pasport my Name & my Father Name & my Mother Name is wrongly mentioned as ADULA GOVARDHAN & ADULA BALAIAH & ADULA ASHAMMA, have Changed my Name & my Father Name & my Mother Name as EDULA VENKATAIAH & EDULA BALAIAH & EDULA ASHAMMA. Changed My DOB from 30-11-1983 to 01-01-1982 as per Aadhar Card.
NT-Vamshi

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఫిట్‌నెస్ లేకుండా రోడ్డెక్కితే సీజ్..

సిటీబ్యూరో, జూన్ 7 (నమస్తే తెలంగాణ) : ఫిట్‌నెస్‌లేని వాహనాలను నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. జూన్ 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులను రవాణాచేసే విద్యాసంస్థల వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 25,677 విద్యా సంస్థల బస్సులు ఉంటే.. ఇప్పటి వరకు 17,020 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 8,657 బస్సులు కూడా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఈ లోగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన విద్యాసంస్థల బస్సులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపై తిరగరాదని, 15 సంవత్సరాలు దాటిన బస్సులు, ఫిట్‌నెస్‌లేని బస్సులు విద్యార్థులను రవాణాచేస్తే ఆ వాహనాలను సీజ్ చేయడమే కాకుండా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జేటీసీ హెచ్చరించారు. విద్యా సంస్థల వాహనాల నిర్వహణ బాధ్యత ఆయా యాజమాన్యాలదే అని చెప్పారు. బస్సును మంచి కండిషన్‌లో ఉంచడంతో పాటు అనుభవజ్ఞులైన డ్రైవర్లను నియమించుకోవాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను తీసుకువెళ్లే వాహనాలపై సైతం తనిఖీలు ఉంటాయని చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. అన్ని జిల్లాల రవాణాశాఖ అధికారులకు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఆయా జిల్లాల్లో జిల్లా రవాణాశాఖ అధికారులు విద్యాసంస్థల యాజమాన్యాలతో, డ్రైవర్లతో సమావేశాలు నిర్వహిస్తున్నారని జేటీసీ తెలిపారు. కాగా, గ్రేటర్‌లో 13,500 విద్యా సంస్థల బస్సులు ఉండగా, ఇందులో 3,071 బస్సులు ఫిట్‌నెస్ చేయించుకోలేదని పేర్కొన్నారు. తక్షణమే ఆ బస్సులు ఫిట్‌నెస్ చేయించుకోవాలని ఆయన సూచించారు.

మత్తుమందు ఇచ్చి

మహిళపై లైంగికదాడి..

బేగంపేట, జూన్ 7: భర్తతో మనస్పర్థల కారణంగా దూరంగా ఉంటున్న ఓ వివాహితకు మత్తుమందు ఇచ్చి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. బేగంపేట ప్రాంతానికి చెందిన ఓ మహిళ(37)కు 2013లో వివాహం కాగా.. భర్తతో మనస్పర్థల కారణంగా బేగంపేటలోని తల్లిగారి ఇంటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో నిజాముద్దీన్ అనే వ్యక్తి ఫోన్‌చేసి డెలివరీ బాయ్‌గా పరియయం చేసుకున్నాడు. తరచూ ఆమెకు ఫోన్ చేస్తూ సందేశాలు పంపుతున్నాడు. అతని వేధింపులు భరించలేక ఓ రోజు పబ్లిక్ గార్డెన్‌లో నిజాముద్దీన్‌ను కలిసి.. భర్తతో గొడవల కారణంగా విడాకులు ఇవ్వాలని చెప్పింది. దీంతో అతను.. విడాకులకు దరఖాస్తు చేసేందుకు ఆమె ఆధార్ కార్డు తీసుకున్నాడు. అనంతరం ఓ న్యాయవాదిని కలిసేందుకు గుడిమల్కాపూర్‌లోని ఓ హోటల్‌కు తీసుకువెళ్లాడు. అక్కడ ఆమెకు పండ్ల రసంలో మత్తుమందు తాగిపించాడు. ఆమె స్పృహ కోల్పోయాక లైంగిక దాడికి పాల్పడి.. ఫొటోలు , వీడియోలు తీశాడు. అనంతరం న్యాయవాది రాలేదని అక్కడి నుంచి పంపించాడు. కొద్ది రోజుల తర్వాత ఫోన్‌చేసి తనకు లక్ష రూపాయలు కావాలని లేదంటే నీ ఫొటోలు, వీడియోలు బయట పెడతానని కుటుంబసభ్యులను బెదిరించసాగాడు. అందుకు భయపడిన ఆమె.. ఏప్రిల్‌లో లక్ష రూపాయలు ఇచ్చింది. మళ్లీ మళ్లీ డబ్బులు కావాలని బెదిరిస్తున్నాడు. ఓ రోజు ఆమె రోడ్డుపై వెళ్తుండగా.. కారులో వచ్చిన అతను బలవంతంగా హోటల్‌కు తీసుకెళ్లి.. మరోసారి లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం బాధితురాలు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్య

మారేడ్‌పల్లి, జూన్ 7: కుటుంబ కలహాలు, భర్తతో గొడవపడి తీవ్ర మనస్తాపానికి గురైన ఓ మహిళ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోగా, ఆమెనును కాపాడబోయిన తండ్రి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. బాలానగర్, ఫతేనగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఆసిఫ్‌కు బేగంపేట పాటిగడ్డ ప్రాంతానికి చెందిన అలియా బేగం (26)తో గత 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు. కొంతకాలంగా కుటుంబ కలహాలు, భర్తతో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం అలియా బేగం పాటిగడ్డలోని తన పుట్టింటికి వచ్చింది. జీవితంపై విరక్తి చెందిన ఆమె శనివారం సంజీవయ్య పార్కు రైల్వే స్టేషన్‌లో ట్రాక్‌పై వెళ్తూ.. ఎదురుగా వచ్చిన రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నది. గమనించిన ఆమె తండ్రి కూతురిని కాపాడబోగా అతనికి గాయాలయ్యాయి.

వీకెండ్ పార్టీ ప్రాణాలు తీసింది..

అతివేగంతో వెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు
ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి

ఘట్‌కేసర్, జూన్ 7: వీకెండ్ పార్టీ చేసుకుని అతివేగంతో వెళ్తుండగా కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని.. ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ పరశురాం వివరాల ప్రకారం.. హయత్‌నగర్ మండలం, కుంట్లూరుకు చెందిన బత్తుల భార్గవ్ యాదవ్(23), సైనిక్‌పురికి చెందిన చేతి వర్షిత్(22), ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, వైజాగ్‌కు చెందిన దినేశ్‌లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు శుక్రవారం రాత్రి ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్‌హౌస్‌లో వీకెండ్ పార్టీ చేసుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత క్రెటా కారులో స్థానికంగా రోడ్లు, చెరువు వద్ద తిరిగి ఇంటికి వెళ్తున్నారు. ఎదులాబాద్ సమీపంలోని మాదారం చౌరస్తా వద్ద అతివేగంగా వెళ్తుండగా కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో కారు వెనుక డోర్ ఊడిపోయింది. కారులో ఉన్న భార్గవ్ యాదవ్, వర్షిత్‌లు కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు కాగా దినేశ్‌కు ఎలాంటి గాయాలు కాలేదు.

ప్రమాదానికి కారణమైన కారు.

ఏఐజీలో స్వల్ప అగ్ని ప్రమాదం

కొండాపూర్, జూన్ 7 : గచ్చిబౌలిలోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ (ఏఐజీ) దవాఖానలో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దవాఖానలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన దవాఖాన సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేస్తూ, ఫైర్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగలేదు. కాగా అంబులెన్స్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962